
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 17 నవంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సుస్థిర అభివృద్ధి సాధనకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :సుస్థిర అభివద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ పురోగతిపై ప్రత్యేక దష్టి సారించి లక్ష్యాల సాధనకు కషి చేస్తున్నట్లు కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై జిల్లాల్లో అమలు జరుగుతున్న సుస్థిర అభివద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన, మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం అమలు వంటి అంశాలపై సమీక్షలు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ యం. హరి నారాయణన్ పాల్గొని మాట్లాడారు.



కలెక్టర్ ఎం హరినారాయణన్

కుల గణనా..వ్యక్తిగత సమాచార సేకరణా..!

కుల గణన కోసం ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈనెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు జిల్లాలోని 38 మండలాలతోపాటు, నెల్లూరు కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో జన గణన సాగనుంది. ఇందుకోసం జిల్లా అధికారులు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం యాప్ తయారు చేశారు. రాష్ట్ర వ్యాపితంగా ఐదో చోట్ల పైలెట్ ప్రాజెక్టు కింద ఎన్నిక చేశారు. జిల్లాలోని ఆత్మకూరు మున్సిపాలిటీలోని అరుంధతీయ వాడలో సాగుతోంది. యాప్ సర్వర్లు మొరాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సమయంలో ఒకేసారి భారీ మొత్తంలో సర్వే నిర్వహించనున్నారు. ప్రతి వ్యక్తి కులంతోపాటు, వ్యక్తిగత వివరాలు స్వీకరించనున్నారు. కులం, పొలాలు, ఆస్తులు, చదువు, పశువులు, గొర్రెలు, కోళ్లు ప్రతి ఒక్క విషయాన్ని రాబట్టనున్నట్లు తెలుస్తోంది. కులం పేరుతో వ్యక్తిగత సమాచార సేకరణకు ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తుంది. జనం నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి..

- ◆27 నుంచి డిసెంబర్ 3వరకు
- ◆769 గ్రామ సచివాలయాల్లో సర్వే
- ◆యాప్ ట్రయిల్ రన్...మొరాయిస్తున్న సర్వర్లు



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వందేళ్ల తరువాత కుల గణనకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతి పదేళ్లకోసారీ జనాభా లెక్కలు తీస్తున్నారు. ఆ సమయంలో కులం, ఇతర వివరాలు తీసుకోవడం పరిపాటి. ఈ ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఒసితోపాటు ఇతర ఉప కులాలు ఉన్నాయి. ఒకప్పుడు ఉద్యోగం, రాజకీయ పదవులు, రిజర్వేషన్లు కోసం కులాన్ని తీసుకునేవారు. దేశవ్యాపితంగా కుల గణన జరగాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. కులాల ప్రాతిపదికన తమకు రిజర్వేషన్లు, ఉద్యోగాలు కావాలనే అంటున్నారు. ఎప్పుడో వందేళ్ల క్రితం జరిగిన దీనిని ప్రభుత్వం అమలు చేయనున్నారు. ఇందుకోసం నెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు వారం రోజులపాటు జరిగే కులగణన సర్వేలో జిల్లాలోని 38 మండలాలు, 769 వార్డు సచివాలయ పరిధిలోని ప్రతి ఒక్కరినీ నమోదు చేయాల్సి ఉంది. సుమారు 22 లక్షల మంది నుంచి వివరాలు స్వీకరించనున్నారు. గురువారం ఎపి రాష్ట్ర కులగణన 2023 కోసం ఎంపిడిఒలు, తహశీల్దారులు, స్పెషలాఫీసర్లకు జిల్లా స్థాయి శిక్షణ ఇచ్చారు. మండల, గ్రామ సచివాలయాలు, క్లస్లర్లుగా విభజించి ప్రత్యేక అధికారి నియమించారు. కలెక్టర్ హరినారాయణన్ ప్రతి రోజూ పురోగతిని సమీక్షించనున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇందులో కీలకంగా కానున్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఐదు చోట్ల పైలేట్ ప్రాజెక్టుగా దీనిని చేపట్టారు. బుధవారం నుంచి ఆత్మకూరు మున్సిపాలిటీలోని అరుంధతీయ వాడలో నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ తయారుచేశారు. సర్వర్లు మురాయిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

కులగణనతో పాటు..!

ప్రభుత్వం ప్రతి ఒక్క వ్యక్తి కులాన్ని తెలుసుకునే ప్రయత్నాలు చేయనుంది. అందుకోసం ఏర్పాట్లు చకచక చేస్తుంది. ఇంత వరకు బాగున్నా మరో కీలకమైన ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి ఇంటికీ వాలంటీర్, సచివాలయ సిబ్బంది వెళుతారు. ఇంట్లో ఉన్న వ్యక్తుల వివరాలు స్వీకరిస్తారు. కులం, చదువుతోపాటు పొలాలు, ఆస్తులు, పశువులు, కోళ్లు, ఇతర ఆదాయ వనరులు వివరాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాలంటీర్ల ద్వార ప్రతి వ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని స్వీకరించారు. ఆధార్ కార్డులు, ఆస్తులు, ఇళ్లు, ఇంటి స్థలాల వంటి వివరాలు తీసుకోవడం విమర్శలకు తావిస్తుంది. ప్రస్తుతం జరగనున్న కులగణన ముసుగులో వ్యక్తి గత సమాచార స్వీకరణ తీసుకోనుండడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నారు. ప్రజలు పూర్తి వివరాలు ఇస్తారా , లేదా చూడాల్సి ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయ కూలీలు, రైతులు, పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగస్తులు, కూలీ పనులు చేసుకునే వారు. ఉదయం 8 గంటలకు వెళ్లి రాత్రి 8 గంటలకు ఇంటికి వచ్చే అవకాశాలున్నాయి. ఇలాంటి సమయంలో వాలంటీర్లు సమయానికి, ఇళ్ల వద్ద ఉంటే వారి సమయానికి అనుకూలంగా కనిపించడం లేదు. వ్యక్తిగత వివరాలు స్వీకరించడం కులగణనకు ఆటంకం కలిగేలా కనిపిస్తోంది. యాఫ్ , సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడం విషయంలో ప్రభుత్వం మరింత లోతుగా పరిశీలిన చేయాల్సి ఉంది. గణన ప్రజల కోసమా, ప్రభుత్వం మరెమైనా వ్యూహం చేస్తుందా చూడాలి.

ఓటరు సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :ఓటర్ల జాబితా సమ్మరీ రివిజన్లో భాగంగా ఓటర్లకు సంబంధించిన ఫామ్స్ అన్ని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన సచివాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఆడ మగ ఓటర్ల నిష్పత్తి, ఓటర్ల నమోదు, పెండింగ్ ఎనామలీస్ ,ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, సవరణలు, ఏపిక్ కార్డ్స్ జనరేషన్, పంపిణీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్లతో సమీక్షించారు. 18 -19 సంవత్సరాల వయస్సు గల యువతను గుర్తించి ఓటర్లుగా చేర్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు .ఎపిక్ కార్డ్స్ జనరేషన్, పంపిణీని దష్టి సారించాలన్నారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పించుటలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన గోడ ప్రతులను గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ యం . హరి నారాయణన్ ఆవిష్కరించారు. ఈ కావలి ఆర్డీఓ శీనా నాయక్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఐసిడిఎస్ పిడి హేన సుజన, డిసిపిఓ సురేష్ తదతరులు పాల్గొన్నారు.

27 నుంచి కుల గణన సర్వే

జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ -అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 27 నుంచి డిశంబర్ 3 వరకు వారం రోజులపాటు జరిగే కులగణన సర్వేలో జిల్లాలోని 769 గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని ప్రతి ఒక్కరినీ నమోదు చేయాలని కులగణన జిల్లా నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని జెడ్‌పి హాల్లో ఎపి రాష్ట్ర కులగణన -2023 భాగంగా ఎంపి డిఒలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లకు జిల్లా స్థాయి శిక్షణ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్ర మంలో అందరూ సంపూర్ణ అవగాహన కల్గించుకుని, తదుపరి డివిజనల్, మండల స్థాయిలోని కింది సిబ్బందికి శిక్షణ ఇవ్వాల న్నారు. ఈశిక్షణలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, ఆర్ డి ఓ లు మాలోల, శీనా నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య, ఐ టి డి ఎ పీఓ మందా రాణి, ఎస్సి సంక్షేమ శాఖ డిడి రమేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న జెసి

అపోహలకు గురికావద్దు..

రాష్ట్రంలో త్వరలో నిర్వహించతలపెట్టిన కుల,గణన కు ఇప్పటికే అమలు లో ఉన్న సంక్షేమ పథకాలకు ఎటువంటి సంబంధం లేదని దానిపై ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావద్దని జాయింట్ కలెక్టర్ రోణంకి కుర్మనాథ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎపి కులగణన -2023కు సంబంధించి జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, ఎన్‌జిఒలు పాల్గొన్నారు. జెసితోపాటు జెడ్‌పి సిఇఒ చిరంజీవి మాట్లాడారు. ల్లాలోని వివిధ కుల సంఘ నాయకులు వెంక య్య, చెంచయ్య, శ్రీహరి రావు, మస్తానమ్మ, సుబ్బయ్య తదితరులు కులగణన గురించి తమ అభిప్రాయాలను తెలిపారు. రాష్ట్ర జంగమ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ వి ప్రసన్న, రాష్ట్ర అవుట్ సోర్సింగ్ ఉద్యో గుల కార్పొరేషన్ చైర్ పర్సన్ సైదాని, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషన్ సింగ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, ఎస్సి సంక్షేమ శాఖ డిడి రమేష్ ఉన్నారు.

అంధకారంలో వ్యవసాయ శాఖ కార్యాలయం

నెల్లూరు సిటీ : సూర్యుడు అస్తమిస్తే అక్కడ వెలుతురు కనిపించదు. కార్యాలయం ముందు భాగం చిమ్మ చీకట్లు కమ్ముకొని ఏ మనిషి ఎక్కడ ఉండేది, ఎవరు వచ్చేది కనిపించదు. ఉన్న ఒక్క విద్యుత్ బల్బు కాలిపోవడంతో నెల్లూరు వ్యవసాయ సం చాలకుల కార్యాలయం అంధకారంలో ఉంది. ఉరుములు కారణంతో బల్బులు, ఫ్యాన్లు కాలిపోయినట్లు తెలుస్తుంది. న్నతాధికారులు స్పందించి ఫ్యాన్లు మర మ్మతులు చేయించడంతోపాటు నూతన బల్బులను అమర్చాల్సిన అవసరముంది.

'కంచర్ల' అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు :2023వ సంవత్సరం బాచ్ విద్యార్థులకు ఫస్ట్‌యిర్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన ఒక సబ్జెక్టు బుక్‌ను రచయితలుగా తమ అధ్యాపకులు భాగస్వాములై ప్రకాశం ఫ్యాకల్టీ సమర్థతకు తార్కాణంగా నిలిచారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్-మెకానికల్ విభాగాల బేసిక్స్ తో కూడిన బుక్‌ను రాయడంలో సివిల్-మెకానికల్ హెచ్‌ఒడిలు డాక్టర్ ఆర్.వి.ఎస్ శర్మ, డాక్టర్ జి.వి.పున్నారావు భాగస్వాములైనట్లు ఆయన వెల్లడించారు. సివిల్, మెకానికల్ బ్రాంచిలతో పాటు కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్(ఇసిఇ) ఎలక్ట్రికల్ తదితర అన్ని బ్రాంచిలకు ఫస్ట్ యర్ లో ఈ సబ్జెక్టు బేసిక్స్ తో కూడి ఉంటుందని ఆథర్స్ వివరించారు.



ధరల స్థిరీకరణపై చర్చ

ప్రజాశక్తి-కందుకూరు :వ్యవసాయంలో రైతులకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రతినెల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగే ధరల స్థిరీకరణ సమావేశాలను ఉపయోగించుకోవాలని ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి కోరారు. గురువారం జరిగిన సమావేశంలో మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. మార్కెట్ యార్డులో ఉన్న గోడౌన్ లో రైతుల పండించిన పంటలను నిలవ చేసుకునేందుకు ప్రభుత్వం ఉత్తరములు జారీ చేసిందని మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు సమావేశంలో చెప్పారు. సమావేశంలో రైతులకు వివిధ పంటల సాగుపై శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నిరసన దీక్షను జయప్రదం చేయండి : సిపిఐ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

సిపిఐ ఆధ్వర్యములో విజయవాడలో జరిగే నిరసన దీక్ష ను ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి తెలిపారు. సంతపేట సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం వాల్‌పోస్టరను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20,21 తేదీల్లో నిరసన దీక్ష విజయవాడలో జరుగుతుందన్నారు. జయప్రదం చేయాలన్నారు. సీనియర్ నాయకులు వి.రామరాజు , నగర నాయకులు వాటంబేటి నాగేంద్రబాబు , షేక్.ముక్తియార్ , కె.సతీష్ కుమార్ , రూరల్ నియోజకవర్గ కార్యదర్శి కె చిన అంకయ్య, సహాయకార్యదర్శి వై.ఆదినారాయణ ఉన్నారు.



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :ఎంఎల్‌ఎ శ్రీధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో 200 కుటుంబాలు చేరాయి. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, చంద్రబాబు నగర్, గాజువాక, వైఎస్‌ఆర్ నగర్, శ్రామిక నగర్ కు చెందిన 200 కుటుంబాలు గురువారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో చేరారు. గుల్జార్ బేగం, లతా, సమీరా, రుక్మిణి, ఝాన్సీ, వెంకటేష్, రాజు, వసంతమ్మ, జ్యోతి, దుర్గా, మురుగ, మస్తానయ్య, సుభాషిని, ఫాతిమా ఉన్నారు.

టిడిపి నూతన కార్యాలయం ఏర్పాటు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31 డివిజన్ శ్రామిక నగర్ లో టిడిపి నూతన కార్యాలయాన్ని రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఎంఎల్‌ఎ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేలలా అందు బాటులో ఉంటామన్నారు.రాజా నాయుడు, జెన్ని రమణయ్య ఉన్నారు.

వైసిపికి ఓటమి ఖాయం

టిడిపి -జనసేన సమన్వయ కమిటీ సమావేశాల్లో నాయకులు



నెల్లూరులో...

నెల్లూరు అర్బన్ :రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి దొంగ ఓట్లు సష్టించి, ఓటర్ల జాబితాని తారుమారు చేసి రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని చూస్తున్నారని, మాజీ మంత్రి, టిడిపి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ ఆరోపించారు. ఆయన ఎన్నిక నాటకాలు ఆడినా వైసిపి ఓటమి ఖాయమని పేర్కొన్నారు. గురువారం జనసేన జిల్లా కార్యాలయంలో జనసేన, టిడిపి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్ ఆటలు సాగవని, రేపటి నుంచి దొంగ ఓట్లపై ప్రత్యేక దష్టి సారిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

ఈ సందర్భంగా జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, జగన్ మోహన్ రెడ్డి కేవలం కక్ష సాధింపు రాజకీయాలు తప్పితే అభివద్ధి కార్యక్రమాలు చేయడం లేదని విమర్శించారు. టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి , జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర కార్యదర్శి ఈగి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కష్ణారెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ , టిడిపి నగర అధ్యక్షుడు మామిడాల మధు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

రాబోయే ఎన్నికల్లో ఐకమత్యంగా పనిచేసి వైసిపి పునాదులు కదిలించబోతున్నామని తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం గురువారం టిడిపి కార్యాలయంలో జరిగింది. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పులి మల్లికార్జునరావు రెండు పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందుగా ఇరు పార్టీల నేతలు ఒకరికొకరు ఆత్మీయంగా పరిచయం చేసుకొని పలకరించుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు పార్టీల కలయిక శుభ పరిణామం అన్నారు. దివి శివరాం గారు మాట్లాడుతూ టిడిపి, జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని తేలిపోయిం దన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పులి మల్లికార్జునరావు మాట్లాడుతూ, తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఇకనుంచి ఉమ్మడి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దేగల దొరస్వామి నాయుడు, లింగసముద్రం మండల జనసేన పార్టీ అధ్యక్షులు అంగులూరి నరసింహారావు, టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, నాదెండ్ల వెంకటరమణయ్య ఉన్నారు.




కందుకూరులో..

'మళ్లీ సిఎం జగనే కావాలి'

కందుకూరు : ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా గురువారం కందుకూరు పట్టణ పరిధిలోని సచివాలయం 11లో జరిగిన సభలో మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, అడ్మిన్ సెక్రటరీ పావని మాట్లాడారు. జిల్లా బి సి సెల్ అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పకర్దీన్ ఆలీ అహ్మద్, జనార్దన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం ఉన్నారు.

నెల్లూరు అర్బన్ : నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి గురువారం రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 41 డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పార్టీ కార్పొరేటర్ లు, నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీని ప్రారంభించారు.క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, ప్రదీప్ రెడ్డి, సుతారం సురేష్, వీరాచారి, కమలాకర్ తదితరులు ఉన్నారు.



కందుకూరులో...

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఉలవపాడు :ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గురువారం విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్టు గ్రంథ పాలకులు దాసరి కోటేశ్వ రరావు తెలిపారు. గురువారం జరిగిన పోటీలకు శాంతినికేతన్, సెయింట్ జోసెఫ్, శ్రీ సాయి ఒలంపియాడ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సైంటిఫిటర్, లిటిల్ ఏజెంట్స్ మొదలకు పాఠశాల చెందిన135 విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణయి తలుగా ఉపాధ్యాయులు జీవనజ్యోతి, రామారావు, సిహెచ్ రమేష ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయంలో గురువారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడోరోజు గ్రంథాలయ పితామహులైన కీర్తిశేషులు ఎస్సార్ రంగనాథన్ , అయ్యంకి వెంకట రమణయ్య ,పాతూరి నాగభూషణం మొదలగు ఉద్యమకారులకి నివాళి అర్పించారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ శ్రీవిద్య హై స్కూల్ ఆదిలక్ష్మి, గ్రంథపాలకురాలు నాగరజని పాల్గొన్నారు.



కందుకూరులో...

పొదలకూరు : గ్రంథాలయాల విజ్ఞానానికి నిలయాలని స్థానిక శాఖా గ్రంథాలయం ఇన్‌ఛార్జ్ దామోదర్ పేర్కొన్నారు. పట్టణంలోని నరసారెడ్డి కాలనీ సమీపంలోని శాఖ గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన గురువారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించికొని నివాళులు అర్పించారు. విద్యార్థులకు వక్తత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : కష్ణపట్నం గ్రామం సచివాలయంలో అదానీ కష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్, అపోలో ఫౌండేషన్, కష్ణపట్నంగ్రామ పంచాయతీ, సంయుక్తంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించాయి. 189మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు కె అశ్వని పి మానస ఉమ్మడి ప్రకాశం జిల్లా హ్యాండ్ జూనియర్ బాలికల జట్టుకు ఒంగోలు లో జరిగిన సెలక్షన్లలో ఎంపికయ్యారు. వారు రాష్ట్ర స్థాయిలో ఏలూరు జిల్లాలో ఈనెల 19, 20 తేదీల్లో జరిగే క్రీడల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం రవి కుమార్, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ పి రాజగోపాల్ కళాశాల పిడి కె.ఆర్. కరుణ కుమార్ విద్యార్థులను అభినందించారు. శుభాకాంక్షలు తెలిపారు.

'మా నమ్మకం నువ్వే జగన్..


ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కొండికందుకూరు సచివాలయం పరిధిలో "మా నమ్మకం నువ్వే జగనన్న" ఎపికి జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, కందుకూరు మండల వైసిపి అధ్యక్షుడు గంగవరపు వెంకటరావు, కందుకూరు మండల జెసిఎస్ కో-ఆర్డినేటర్ చీమల వెంకట రాజాల అధ్యక్షతన ప్రారంభించారు. అనంతరం గహసారధులు, వాలంటీర్లకు ఏర్పాటు చేసిన శిక్షణలో పాల్గొన్నారు. స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి వైఎస్‌ఆర్ సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, జి.మేకపాడు సర్పంచ్ గూడపాటి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు తొట్టెంపూడి శ్రీనివాసరావు, ఇంటూరి మాధవరావు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉలవపాడు :మండలంలోని చాగొల్లులో శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణం శంకుస్థాపన గురువారం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరి ఎంఎల్‌ఎ మానుగుంట మహేందర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట సర్పంచి లేళ్ళపల్లి లతా చంద్రశేఖర్, శ్రీశైల దేవస్థానం సభ్యులు ధర్మరాజు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ యనమాల మాధవి, వైఎస్‌ఆర్సిపి నాయకులు కడియాల సుబ్బారావు, గాజుల శీను, కాకు గోపి, వర్ధినేని కోటేశ్వరరావు, జాజుల వెంకటేశ్వర్లు, తమ్మినేని నరసింహ నాయుడు, కారసాల శీను, అంకమ్మ నాయుడు, కడియాల రామ్మూర్తి ఉన్నారు.

డంపింగ్ యార్డును తొలగించాలి

ప్రజాశక్తి-కందుకూరు : డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే పొగ, దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని కందుకూరు పట్టణం 12వ వార్డుకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆనందపురం రోడ్డు, ఎర్రగుంటపాలెం ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. స్థానికులు తమ సమస్యలను ఆయనతో చెప్పుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డ్ అధ్యక్షులు మంగపాటి శ్రీను, స్థానిక నాయకులు కోటపూరి శ్రీను, చెమిడిగుంట రాజశేఖర్, జక్కుల వెంకటరావు, గొట్టిముక్కల గోవర్ధన్, కసుకుర్తి ప్రభుకుమార్, దారా ఆత్రేయ, రెహమాన్, సయ్యద్, నాయబ్, రసూల్, హజీర్, సిరాజ్ , సలాం, ఆరిఫ్, సాదు మనోజ్, మేడికొండ రమేష్, కోరుకొండ విష్ణు, భాస్కరరావు, జక్కుల శ్రావణ్ ఉన్నారు.



మంత్రికి 'పేర్నాటి' కృతజ్ఞతలు


నెల్లూరు అర్బన్ : మంత్రి కాకాణి నివాసంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కలిసి ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి గురువారం మంత్రిని కలిశారు. నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులుగా పేర్నాటి కోటేశ్వరరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో ఆయన మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -కలువాయి : కలువాయి మండల కేంద్రంలోని కరెంట్ సబ్ స్టేషన్ వద్ద 2 బైక్ లు ఢీ కున్నాయి. ఈ ఘటన లో మండలం లోని కుల్లూరు గ్రామానికి చెందిన అశోక్, వెంకట రెడ్డి పల్లికి చెందిన ఇద్దరికి గాయాలయ్యాయి. గాయ పడిన వారిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. కలువాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాన్ డెల్టా కింద నారు మళ్లు వేసుకోవద్దు

ప్రజాశక్తి-కావలి
సోమశిలలో నీరు లేనందున రైతాంగం నారుమళ్లు వేసుకుంటే నష్టపోతారని, పంట వేసి నష్టపోయే కంటే పంట వేయకపోవడమే మంచిదని ఈ సీజన్‌కి మెట్ట పైర్ల వైపు దృష్టి సారించాలని కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాపకుమార్ రెడ్డి రైతులకు సూచించారు. 18వ తేదీన డెల్టా ప్రాంతాలైన అల్లూరు, జువ్వలదిన్నె, రామన్నపాలెం పంచాయతీ లకు నీరు విడుదలచేస్తున్నామన్నారు. రైతాంగం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కావలి నియోజక వర్గంలోని డెల్టా ప్రాంతమైన అల్లూరు, జువ్వలదిన్నె, కడనూతల అల్లిమడుగు, రామన్నపాలెం చెరువుల ఆయకట్టు కింద నారుమళ్లు వేసుకున్న రైతుల అభ్యర్థన మేరకు ఈనెల 18వ తేదీన డెల్టా ప్రాంతానికి ఇరిగేషన్ అధికారులతో చర్చించి సోమశిల జలాలను విడుదల చేస్తున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల


మాట్లాడుతున్న కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి

కాలంలో నెల్లూరులో జరిగిన ఐ.ఎ.బి. సమావేశంలో కావలి నియోజకవర్గానికి నీటి కేటాయింపుల్లో భాగంగా 20వ తేదీన సోమశిల జలాలు విడుదల చేయాలన్నారు. నారుమళ్లు వేసుకున్న రైతుల అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని రెండు రోజులు ముందుగానే నీటిని విడుదల చేస్తున్నట్లు అన్నారు. కాకపోతే ఈసారి కావలి కాలువ కింద ఉన్న నాన్ డెల్టా రైతాంగం నారుమళ్లు వేసుకోకుండా ఉంటేనే మంచిదన్నారు. నారుమళ్లు వేసుకుని నష్టపోయే కంటే పంట వేసుకోకుండా ఉంటేనే లాభదాయకమని సూచించారు. నీటి కేటాయింపుల్లో నాన్ డెల్టా ప్రాంతానికి అన్యాయం జరిగిందని ప్రతిపక్ష పార్టీలు రైతాంగాన్ని పక్కదోవ పటిస్తున్నాయని ఎద్దేవా చేశారు. పనిగట్టుకుని విపక్ష పార్టీలు రైతులను మాయ చేస్తూ ,నీటి కేటాయింపుల్లో కావలి నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు రాజకీయాలు చేయటం మాని రైతులకు సాయం చేసే విధంగా సలహాలు ఇవ్వాలని హితవు పలికారు. గత పదిహేను సంవత్సరాలను నుంచి సోమశిల జలాలను పరిశీలిస్తే నవంబరు, డిసెంబర్‌లలో ఐదు టీఎంసీల నీరు కన్నా నిల్వ కావడంలేదన్నారు. నవంబర్లో మూడు టీఎంసీలలో నీరు ఉండగా అదే డిసెంబర్లో మరో రెండు టీఎంసీలు నీరు మాత్రమే చేరుతుందన్నారు. దానివలన కావలి నియోజకవర్గంలోని నాన్ డెల్టా కింద ఉన్న రైతాంగం అందరికీ పంటలు వేసుకోవడానికి నీరుసరిపోదని సూచించారు. పంటవేసుకుని నష్టపోయేదాని కన్నా ఆరుతడి పంటలైన మెట్ట పంటలు వేసుకోవడం రైతాంగానికి ఉపయోగపడు తుందన్నారు. వర్షం కురిస్తేనాన్, డెల్టారైతాంగం వరిసాగు చేసుకొని మంచి పంటలు పండించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఒకవేళ వర్షం పడకపోతే పంటలు వేసుకున్న తర్వాత నీరు అందకపోతే పంటలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతన్నలకు సూచించారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. తన విన్నపాన్ని అర్థం చేసుకోవాలని మెట్ట సాగుకు చెందిన పంటలు వేసుకోవాలని కావలి నియోజకవర్గ రైతులను కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఇ కే.నాగరాజు, డిఇ మధు, ఎఇ వినయ్ కుమార్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి మాఫియా

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
మండలంలో మట్టి మాఫియా బరితెగించి అనుమతులు లేకుండా మట్టి తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే..మండలంలోని నరసాపురం గ్రామంలో బ్రిటిష్ కాలం నాటి దొరువును కొందరు అక్రమా ర్కులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తు న్నారు. గత కొంతకాలంగా దొరువును అధికారుల అండ దండలతో కొంచెం కొంచెం పూడ్చ సాగారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరుతున్నాయి. అధికారుల ఆశీస్సులు మెండుగా ఉండటంతో మట్టి దందా జోరుగా సాగిస్తూ సంవత్సరకాలం నుండి దొరువును ఆక్రమిస్తూ అడ్డగోలుగా మట్టి తోలుతూ ఆక్రమిస్తూ ఉన్నా ఏ అధికారి ప్రశ్నించిన దాఖలు లేవు. గురువారం టాక్టర్లు పెట్టి మట్టిని తరలిస్తూ ఉండటంతో


ట్రాక్టర్‌తో మట్టి తరలిస్తున్న దృశ్యం

స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. మట్టి తోలకాలు ఆగాయి. పగలు, రాత్రీ తేడా లేకుండా తవ్వకాలు చేపడు తున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. అధికారులకు మట్టి మాఫియా నుంచి భారీగా ముడుపులు అందడంతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియాపై తగిన చర్యలు తీసుకోవాలని, మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకు తగిన చర్యలు చేపట్టి దోరువును ఆక్రమణ చర నుంచి కాపాడాలని నర్సాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయంపై తహశీల్దార్ సుబ్బయ్యను అడగగా మట్టి తరలింపుల వ్యవహారంపై రెవెన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధం లేదన్నారు. మట్టిని తరలిస్తుంటే మైనింగ్ అధికారులకు తెలపాలని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కావలి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక 11వ వార్డులో జరిగిన గడప గడపకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత 186 రోజులుగా దిగ్విజయంగా కొనసాగుతున్న గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం... కావలి నియోజకవర్గంలో యజ్ఞంలా సాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం. ప్రతి గడపలోనూ ఆప్యాయత పలకరింపులు, ఆత్మీయ స్వాగతాలు. కనిపించాయి. 11వ వార్డ్ ఇన్‌ఛార్జ్ ఆత్మకూరి రాజేష్ ఆధ్వర్యంలో గడపగడపలో కలిసిన ఎదురైన రీతిలో ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి బ్రదర్స్, వైసిపి నాయకులు, వార్డు ఇన్‌ఛార్జులు, మెప్మా సభ్యులు, వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలం భీమవరంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండవ రోజు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. ఆయన ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల బుక్ లెట్ కరపత్రాలను అందచేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ లక్ష్మారెడ్డి రెడ్డి, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాస్ యాదవ్, అల్లం పాడు సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి, బూ దవాడ సచివాలయ కన్వీనర్ ప్రతాపరెడ్డి, బేరి రామ్మోహన్ రెడ్డి, చంద్ర నారాయణస్వామి, కల్లూరు జనార్దన్, దుద్దుకుంట జయరామిరెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-జలదంకి: మండల కేంద్రమైన జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ లక్ష్మీ ఆధ్వర్యంలో జాతీయ ఫ్లోరోసిస్ నివారణ నియంత్రణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పర్యవేక్షకులు సచివాలయం ఆరోగ్య మిత్రులకు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ఫ్లోరోసిస్ ను ఎలా గుర్తించాలి నివారణ నియంత్రణపై శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి వచ్చినటువంటి జిల్లా ఫ్లోరోసిస్ నివారణ నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ అయినటువంటి డాక్టర్ దివ్య ఆరోగ్య సిబ్బంది అందరికీ ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ సోమేశ్వర రావు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్ హరిప్రసాద్, హెల్త్ సూపర్వైజర్లు ఎస్ వెంకటేశ్వర్లు, కే శేఖరాజీ, ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి సాధనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్రంలో ప్రగతి సాధించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వాసిలి గ్రామ సచివాలయంలో ఏపీకి జగన్ మళ్లీ ఎందుకు సిఎం కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రయోజనాలను వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో ప్రజా ఆరోగ్య దృష్ట్యా విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు ప్రజల వద్దకే డాక్టర్లు వెళ్లి వైద్య అందించడం. ప్రజల బాగోగుల కోసం వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జగన్మోహన్ రెడ్డి గొప్పతనం అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు బొద్దు, గిరి నాయుడు, పద్మయ్య, ఏ. శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెట్ట ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి-ఉదయగిరి: మెట్ట ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం జరిగిన ఐఎబి సమావేశంలో డెల్టా, నాన్ డెల్టా పేరుతో డెల్టా ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాలనుకోవడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డెల్టా ప్రాంతంలో వ్యవసాయ బోర్లలో ఉన్న సోమశిల జలాలను 30 టీఎంసీలు ఉన్న డెల్టా ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం విడ్డూరంగా ఉందని, మెట్ట ప్రాంత రైతులకు తీవ్రంగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

మళ్లీ జగనే సిఎం కావాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపాలంటే మళ్లీ జగనే సిఎం కావాలని ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సి.హెచ్ ఆదిశేషయ్య అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మెప్మా ఆఫీస్ సచివాలయంలో నిర్వహించారు. అనంతరం మున్సిపల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణ అధ్యక్షతన సచివాలయ పరిధిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక 7, 8, 9 వార్డుల్లో ఇళ్లను సందర్శించి ప్రజలకు అందుతున్న పథకాల గురించి వివరించారు.



అక్కడి ప్రజలు తమకు అందుతున్న పథకాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ రాబోవు ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు... అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్... గోపారం వెంకట రమణమ్మ, వైస్ సర్పంచ్... షేక్ సర్దార్, డాక్టర్ కె.వి శ్రవణ్ కుమార్, యువ నాయకులు నోటి వినోద్ కుమార్ రెడ్డి, కొన్నిలద్దు రమాదేవి, పుచ్చలపల్లి రాధిక, నౌషాద్ బేగం, మహబూబ్ బాషా, శివకోట రెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-కోవూరు: పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం ట్రాన్స్‌కో విజిలెన్స్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో వారు 20 గృహాలకు పైగా లోడ్ ఎంత ఉంది అనే విషయాలపై నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 19 గృహాలకు సంబంధించి అడిషనల్ లోడ్ కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఒక ఇంటిలో అక్రమంగా విద్యుత్ వాడుతున్నట్లు ఆ ఇంటిపై కూడా కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ట్రాన్స్‌కో విజిలెన్స్ డిఇ కె. కృష్ణమూర్తి, ఏఈ కె. సుధీర్, తదితరులున్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం చేయాలి

ప్రజాశక్తి-కోవూరు: విద్యార్థులు ప్రాథమిక దశ నుండి క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయడం ద్వారా వారిలో దాగి ఉన్న అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో గురువారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఆర్. సత్య నారాయణ, ప్రధానోపాధ్యాయులు కె.భారతి, ఉపాధ్యాయులు పద్మరేఖ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఎం.జె.మాణిక్య రావు వర్ధంతి

ప్రజాశక్తి-కావలి: ఎంజెడ్ కళాశాల అధ్యాపక సంఘం(యూత్) ఆధ్వర్యంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో శంకరన్ హాల్లో గురువారం కీర్తిశేషులు ఎం.జె.మాణిక్యరావు 15 వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి (యూత్) ప్రెసిడెంట్ కొండు మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. (యూత్) నాయకులు ఎం.శ్రీనివాసుల రెడ్డి, ఐ.సదాశివరెడ్డి, డాక్టర్ పి.శ్రీనివాస సాయి, డాక్టర్ డి.వెంకట్రావు పాల్గొన్నారు. మాణిక్యారావుకు అధ్యాపకులందరూ ఘనంగా నివాళులర్పించారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ 16వ వార్డు విజిలంగుల కాలనీలో గురువారం రాత్రి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో మన్నవ రవిచంద్ర, మండవ వెంకట్రావు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

సంక్షేమ పథకాల ప్రదాత జగనన్న

ప్రజాశక్తి-జలదంకి: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జమ్మలపాలెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి అన్నారు. గురువారం జమ్మలపాలెం సచివాలయ ఆవరణలో మరలా జగనన్న ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే కార్యక్రమం సర్పంచ్ బుర్రి శ్రీవేణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా జగనన్నను గెలిపించుకుందాం అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శివలిలమ్మ , సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి, ఇందిరమ్మ మాజీ సొసైటీ చైర్మన్ గుర్రం జగ్గయ్య నాయుడు, ప్రసాద్ నాయుడు, బోడిమల్ల కష్ణారెడ్డి, ఎంపీటీసీ వాసిపల్లి లీలావతి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేమమే సిఎం ధ్యేయం


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైన చేజర్ల మండల పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆదూరుపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల లబ్ధిపోస్టర్‌ను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి ప్రతి సంక్షేమ పథకాన్ని అందచేశారని, ప్రతి పేదవాడి గడప వద్దకే సంక్షేమాన్ని దరి చేర్చారన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ పూనూరు గంగాధర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్ధసారధి, ఇఒపిఆర్‌డిఆర్ డి రామయ్య, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాధారణ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు మేకల సుజాత ఆధ్వర్యంలో ఎంపీడీఓ వెంకట సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు మేకల సుజాత మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లోని పనులను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు, మాల్యాద్రి, మేకల శ్రీనివాసులు, పద్మమ్మ, జేపీ గూడూరు సురేష్ గౌడ్, పి.అనిత, మంజుల, రావి సుప్రజా పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-వరికుంటపాడు: ప్రజా సంక్షేమమే సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారని వైసిపి మండల కన్వీనర్ మందల తిరుపతినాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ ఆలీ అహ్మద్ తెలిపారు. గురువారం మండలంలోని కాంచెరువులో సచివాలయ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగన్ రాష్ట్రానికి ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి నాలుగున్నరేళ్లలో ప్రజల అభివద్ధి, సంక్షేమ



కార్యక్రమాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పెట్టుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, సర్పంచులు మందల మల్లేశ్వరి, బండారు రవణమ్మ నాగభూషణం. శేషం నాగభూషణం, పీర్నంపాటి పెద్ద మౌలాలి, కొండిపోగు దిలీప్, ఎర్రమల ప్రభాకర్ రెడ్డి, కుమ్మిత ప్రతాపరెడ్డి, మాగంటి శ్రీనివాసులు, జిలాని, చంచల మధు, నారాయణరాజు పాల్గొన్నారు.

సిడిపిఒ మృతికి పలువురు నివాళులు


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఒగా పనిచేస్తున్న జి. జైనకుమారి అనారోగ్యంతో చెన్నయ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆమె మతి అత్యంత బాధాకరం. ఆమె మతికి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని పలువురు తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపు తున్నట్లు రాధ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, సహాయకులు, తది తరులు పాల్గొన్నారు.

వరి పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన చింతనబోయిన రత్తయ్య అనే రైతుకు చెందిన వరి పంటలో గురువారం వ్యవసాయ శాఖ సిబ్బంది వరి పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఇరువైపులా ఐదు మీటర్ల పొడవు వెడల్పు విస్తీర్ణం లో పంట కోతను నిర్వహించగా అందులో 14.36 కేజీల దిగుబడి వచ్చిందన్నారు. ఈ ప్రయోగం ప్రకారం ఎకరాకు సుమారు 30 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుందని ఎఎస్ఒ కె.నాగేంద్ర, వీఏఏ నరేంద్రలు అంచనా వేశారు.

డిపోకు త్వరలో కొత్త బస్సులు

ప్రజాశక్తి-కావలి: త్వరలో కావలి డిపోకు కొత్త బస్సులు రానున్నాయని, వాటిని కావలి - పామూరు, కావలి - గానుగపెంట, కావలి - ఇస్కపల్లి తదితర ప్రయాణికులు దీర్ఘ కాలంగా కోరుతున్న రూట్లలో నడుపుతామని


మాట్లాడుతున్న డిఎం

కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తొమ్మిదిమంది వివిధ మండలాలకు చెందిన ప్రయాణికులు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలుపగా, తక్షణం వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కొత్త రూట్లలో బస్సులను కోరగా, 2011 సంవత్సరం నుండి కొత్త బస్సులు కొనుగోలు చేయలేదని, ప్రస్తుతం 1500 బస్సులు కొత్త బస్సులను కొనుగోలు చేయగా, వాటిని త్వరలో డిపోలకు కేటాయిస్తారని తెలిపారు. వెంటనే ప్రయాణికులు కోరుకున్న రూట్లలో బస్సులు ప్రారంభిస్తామని తెలిపారు.

క్రీడా మైదానాలు పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు: మైదానాలను గురువారం కోవూరు నియోజక వర్గ ప్రత్యేకాధికారి డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, ఎంపీడీఓ శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వచ్చే నెల డిసెంబర్‌లో జరిగే ఈ క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, షటిల్, ఖోఖో కబడ్డీ


పరిశీలిస్తున్న అధికారులు

పోటీలకు సంబంధించి మండలంలో అనువైన క్రీడా మైదానాలను పరిశీలించడం జరిగిందన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాల, గుమ్మళ్లదిబ్బ, పాటూరు, ఇనమడుగు, లేగుంట పాడు, వేగూరు గ్రామాల్లోని ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణాలను అధికారులు పరిశీలిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు నరసింహమూర్తి, ఫిజికల్ డైరెక్టర్లు దేవిక మధుసూదన్ రావు, రమేష్‌బాబు, రమేష్, తదితరులు ఉన్నారు.

మంగళసూత్రం బహూకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలో ఏసు పోగు కిషోర్, సౌందర్య వివాహ మహోత్సవానికి పిఎస్ ఆర్ చారిట బుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సాకారంతో మాజీ మండల అధ్యక్షుడు పసుపులేటి వెంకటేశ్వర్లు గురు వారం వారి కుటుంబ సభ్యులకు మంగళ సూత్రాన్ని బహుకరణగా అంద జేశారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సీతారామయ్య, వరలక్ష్మి, చారి టబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరు లున్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు పంచాయతీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎం.రాధయ్య, ఎం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గ్రంథాలయ పితామహుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులకు మంచి తెలివి తేటలు వస్తాయని, చదువుతోపాటు ఇతర పుస్తకాలను కూడా చదవాలని సూచిం చామన్నారు. సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు రంగనాథం, వెంకట రమణయ్య ,విద్యార్థులు, సిబ్బందిపాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు

ప్రజాశక్తి-విడవలూరు: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం గ్రంథాలయ పితామహుడైన శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, గ్రంథాలయ శాస్త్ర పితామహుడైన రంగనాధన్ లకు చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. వారిసేవలను గురించి కొని యాడారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల లైబ్రేరియన్ శ్రీవాణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'అళహరి'జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి: జనసేన నాయకులు, అందరికి సుపరిచితులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ జన్మదిన వేడుకలు గురువారం ఆయన అభిమానులు ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. కావలి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలంలో ఉన్న దేవాలయాల్లో పూజలు, కార్యకర్తలు కేక్ కట్టింగ్స్ చేయడం జరిగింది. ఈ సంబరాలలో భాగంగా కావలి పట్నంలో శివాజీ సెంటర్ వద్ద కేక్ కటింగ్ చేసి వారి సంతోషాన్ని పంచుకున్నారు. అధికార ప్రతినిధి మాట్లాడుతూ జనసేన అంటే సుధాకర్ అన్న అని ప్రజల్లో ఉందన్నారు. కార్యక్రమంలో పెద్దలు గుంటుపల్లి కష్ణయ్య , శ్రీ మానేపల్లి రిషికేష్, ఆలా శ్రీనాథ్, తిరుమలశెట్టి సుధీర్, గుండుపల్లి వెంకయ్య, బెల్లంకొండ మస్తాన్, ఆది, మంద శ్రీను, మల్లికార్జున్, జాన్, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

హుండీలోని ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-సంగం: మండల కేంద్రంలోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో ఈఓ వర ప్రసాద్ హుండీ లెక్కింపు నిర్వహించారు. జూన్ నుంచి నవంబర్ వరకు భక్తులు స్వామి అమ్మవార్ల కు సమర్పించిన కానుకలను లెక్కించారు. 5 నెలల 19 రోజులకు గాను 73 వేల 492 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇటీవల ఆలయాల లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ముందుగా హుండీ లెక్కించడం జరిగిందని తెలిపారు.

వేమిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం: శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం,కార్తీక మాసం సందర్భంగా మల్లికార్జున స్వామి వారికి ప్రతి సోమవారం పర్వదినములలో జరుగు విశేష కార్యక్రమంలో పాల్గొనవలదిగా గురువారం గౌరవ రాజ్య సభ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సిహెచ్ తిరుమలేశ్వర్ రెడ్డి ఐపిఎస్‌ని, దేవస్థాన ఛైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి గిరికష్ణ, ఆలయ అర్చకులు, వేదపండితులు కలిసి శ్రీవార్ల శేష వస్త్రములు, ప్రసాదములు ఆహ్వాన పత్రికలు అందజేసి కార్తీక మాస విశేష కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానించారు.

ఆర్ఎస్ఆర్‌ని సందర్శించిన మలేషియా యూనివర్సిటీ బృందం

ప్రజాశక్తి-బిట్రగుంట: విద్య, పరిశోధన అంశాల పై పరస్పరం సమాచారం , సహకారం ఇచ్చి పుచ్చుకోవడానికి కావాల్సిన అంశాలను చర్చించడానికి మలేషియా వర్సిటీ అధికారులు డాక్టర్లు మహ్మద్ అబ్దుల్ కరీం, డాక్టర్ మొహమ్మద్ ఆరీఫుల్లా గురువారం కడనూతల గ్రామంలోని ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ మలేషియా వర్సిటీ అధికారులు ,ఆర్ ,ఎస్, ఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి. వీర నారాయణ రెడ్డి అన్ని విభాగాధిపతులతో సమావేశమై పలు అంశాలపై చర్చించామని తెలిపారు.

నీటి కేటాయింపుల్లో వివక్ష తగదు..

ప్రజాశక్తి-కావలి: సోమశిల జలాశయ నీటి కేటాయింపుల్లో వివక్ష తగదని డెల్టా, నాన్ డెల్టాలుగా విడదీసి డెల్టా రైతులకు మాత్రమే లబ్ధి చేకూర్చేలా నీటికేటాయింపులు జరగటం హేయమైన చర్యని సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు ఆరోపించారు. గురువారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

గ్రంథాలయ ఉద్యమ పితామహులకు నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండో రోజు గ్రంథాలయ ఉద్యమంలో కషి చేసిన అయ్యర్, ఎస్ఆర్ రంగనాథ్ చిత్రపటాలకు వైసీపీ మండల మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల కషి ఫలితమే నేడుగ్రంథాలయాలు వెలసి ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలపై మక్కువ పెంచుకొని విజ్ఞానం పొంది అభివద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, కష్ణవేణి, కళ్యాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సంక్షేమం అభివృద్ధి

ప్రజాశకి-విడవలూరు: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సంక్షేమం అభివద్ధి పరుగులు పెడుతుందని జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్ రెడ్డి అన్నారు. దంపూరులో గురువారం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైసీపీ నాయకులు సర్పంచ్ సురేంద్ర రెడ్డితో కలసి వైసీపీ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం దంపూరు గ్రామంలోని సంక్షేమ పథకాల ఫ్లకార్డులను ఆవిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన పథకాలను నిధులను అభివద్ధిని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, సచివాలయం మండల్ కన్వీనర్ నవీన్ రెడ్డి, మురళి రెడ్డి సచివాలయం వాలంటీర్స్, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి-విడవలూరు: ప్రజా సమస్యలపై దష్టి పెట్టి ఆ సమస్యలు పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బావానమ్మ అధికారులకు సూచించారు. మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా వరిణి సర్పంచ్ మల్లికార్జునరావు మాట్లాడుతూ అలగాని పాడు బస్సును వీరారెడ్డి పాలెం మీదుగా వరిణిగ్రామం వరకు రావాలని అన్నారు. ఊటుకూరు ఎంపీటీసీ రాములు మాట్లాడుతూ, కావలి బస్సు ను ఊటుకూరు పెద్ద పాలెం వరకు నడపాలని ఆర్ టీసీ అధికారులను కోరారు. .కార్యక్రమం లో జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య, సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు ఇన్‌ఛార్జి ఎంపీడీఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన పోస్టల్ సేవలు

ప్రజాశక్తి-సంగం: తపాలా శాఖలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్, సేవింగ్స్, సుకన్య సమద్ధి యోజన,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఐపిపిబి బ్యాంకింగ్ సేవలు, స్టాంప్స్ కలెక్షన్,మెయిల్స్, పార్సెల్ వంటి పథకాలు ఉంటాయని,వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను భాగస్వామ్యులను చేయాలని ఆత్మకూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అహమ్మద్ హుస్సేన్ అన్నారు. గురువారం సంగం ఉపతపాలా కార్యాలయంలో అనుమసముద్రం పేట, గుంపర్లపాడు సంగం గ్రామీణ పోస్టల్ ఉద్యోగులతో ఆయన అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ స్థాయి గ్రామీణ తపాలా ఉద్యోగులు పోస్టల్ సేవలను గురించి ప్రజలకు వివరించాలన్నారుకార్యక్రమంలో సంగం సబ్ పోస్టు మాస్టర్ కె. అనుదీప్, మెయిల్ ఓవర్ సీర్ సిహెచ్.వెంకయ్య,జి.డి.ఎస్.స్టాఫ్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలి జర్నలిస్ట్ మామిడాల సాయికుమార్ సతీమణి 'మానస' చెన్నై లోని ఒక ప్రయివేట్ హాస్పిటల్ లో చేతికి సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని, కావలి గాయత్రి నగర్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గురువారం కావలి తెలుగుదేశం నాయకులు, కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శి ంచారు. హాస్పిటల్‌లో ఉన్న సమయంలోనే ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని కృష్ణారెడ్డి తెలిపారు. వారి నివాసానికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా విశ్రాంతి తీసు కోవాలని, వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు.

రైతులకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి-సంగం: అగ్రికల్చర్ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తన నిల్వల పై స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీహరి తో చర్చించారు. అనంతరం ఆయన మండల పరిధిలోని తరుణవాయి అర్బికేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎబి తీర్మానం ప్రకారం ఈ నెల 20 నుండి డెల్టా రైతులకు సాగునీరు విడుదల చేస్తారని తెలిపారు. ఈ మేరకు డెల్టా రైతులు నీరు విడుదల చేసిన వెంటనే నార్లు పోసుకోవాలని సూచిం చారు. అదేవిధంగా జిల్లాలో రైతులకు ఎరువులు,విత్తనాలు కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాధుల తోటను కాపాడాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: పవిత్రంగా దైవ సమానంతో చూసుకుంటున్న మా పితమూర్తులు వారి తల్లిదండ్రుల సమాధులను హైవే పేరట తొలగించడం బాధాకరమని బర్జిట్ మెమోరియల్ సెంటనరి బాప్టిస్ట్ చర్చి సంఘ సభ్యులు తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రవిత్రంగా చూసుకునే పూర్వీకుల సమాధులను తొలగించడం బాధాకరమని ఈ విషయాన్ని వైసిపి నియోజవర్గ ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి దగ్గరకు తీసుకుపోయి వచ్చే బైపాస్ ను మార్పుచేసే విధంగా ఆయనతో మాట్లాడి న్యాయం జరిగేలా చేస్తామన్నారు.